




# మనం
## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం | 19 | నవంబర్ | 2023 | పేజీలు : 8


# రైతులు బాగుండాలె



-నీటి తీర్వా లేదు....24 గంటల కరెంటు

-లఫంగా మాటలకు మోసపోవద్దు

-ధరణితో సమస్యలకు చెల్లుచీటి

-కాంగ్రెస్ గెలిస్తే మూడు గంటల కరెంటే

-పాలిచ్చే బర్రె వద్దని

దున్నపోతు కొంటామా?

-రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్

సిద్దిపేట/చేర్యాల, నవంబర్ 18, మనం న్యూస్ ప్రతినిధిః రైతులు బాగుంటే నలుగురు బాగుపడుతరు... రైతులు ఆర్థికంగా స్థిరపడితే అందరికి పని దొరుకుతది... వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని మొదలుపెట్టినం. ఇంకో పదేళ్లలో రైతులు బాగుపడతరు... అని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లయినా ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన మార్పు రాలే... ఇంకా పరిణతి రావాలి.. ఎన్నికలంటే అబద్ధాలు, కిరికిరి మాటలు, హత్యాయత్నాలు చాలా దురదృష్టకరం. ఈ పద్ధతి మారాలే... అమెరికాలాంటి ప్రచార పద్ధతి ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడ్డరు. సాగునీరు దేవుడెరుగు... తాగునీళ్లకే ఇబ్బంది పడ్డరు... పాడిపరిశ్రమ పూర్తిగా దెబ్బతిన్నది... కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో... అయితే కేసీఆర్ శవయాత్ర లేకుంటే తెలంగాణ జైత్ర యాత్ర మిగతా 2లో..



# బీజేపి బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మకండి

2 లో

ఇచ్చిన హామీలు నెరవేర్చని రఘునందన్‌రావు

భూ నిర్వాసితులకు న్యాయం చేయని బిఆర్ఎస్

దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



# బీజేపితోనే అభివృద్ధి సాధ్యం

4 లో

-బిఆర్ఎస్‌వి మాటలు తప్ప చేతల్లేవు

-తొమ్మిదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలే

-క్వాటర్ సీసాల మీద ఉన్న ప్రేమ నిరుద్యోగులపై లేదు

-దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు



# రైతులు బాగుండాలె



మొదటి పేజీ తరువాయి..

అని మొదలు పెడితే అందరూ కలిసి్రరు. తప్పని పరిస్థితుల్లో 33 పార్టీలు తెలంగాణకు సై అంటే తెలంగాణ వచ్చింది తప్ప ఇదెవ్వరియ్యలేదన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారంనాడు జనగామ నియోజకవర్గం చేర్యాలలో బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ఎన్నికలంటే పార్టీకొకరు పోటీ చేస్తరు.. అభ్యర్థి గుణగణాలు చూడాలే.. అంతకుమించి పార్టీల చరిత్ర, నడవడిక అత్యంత అవసరం. తెలివితో ఓటేసినప్పుడే మంచి ప్రభుత్వాలు వస్తాయి. ఓటు వజ్రాయుధం.. విచక్షణతో వినియోగిస్తే తలరాత మారుతుందన్నారు. ఈ పార్టీ చరిత్ర మీ అందరికీ తెలుసు. పుట్టిందే తెలంగాణ రాష్ట్రం కోసం, హక్కుల సాధన కోసం. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరిగిందో, పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ఏం చేసిందో ఎక్కడికక్కడ చర్చ జరగాలే. నాడు ప్రత్యేకంగా ఉన్న తెలంగాణలో ఓడగొట్టి ఆంధ్రాలో కలిపిందే కాంగ్రెస్సే అన్నారు. మలిదశ ఉద్యమంలో తప్పని పరిస్థితుల్లో టీఆర్ఎస్‌తో చేరి కుట్రలు చేసే ప్రయత్నం చేసింది. అయినా ఎక్కడా తలొంచలే... ఫలితంగా రాష్ట్రం వచ్చిందన్నారు. ఆనాడు బచ్చన్నపేట చెరువు ఎట్లుండే.. మంచినీళ్లు లేకుండే... ప్రజల గోస చూసి అక్కడే రెండు గంటలు ఏడ్చినా. ఇప్పుడు కాలంతో పని లేదు... ఎప్పుడూ చెరువు నిండే ఉంటుందన్నారు. నాడు అరిగోస పడ్డ తెలంగాణ గొడగొడ ఏడిస్తే ఎవ్వరు రాలే.. ఉద్యమం కోసం పిడికిలి ఎత్తితే చేయి కలపలే.. నేడు అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ చేసినం.. మంచినీరు, సాగునీటికి కొదువ లేదు. ఈ సమయంలో ఆయా పార్టీలు చెప్పే లఫంగా మాటలకు మోసపోవద్దు.. వాళ్ల మాటలు ఇననికి మనమేమన్నా పిచ్చిగోషిగాళ్లమా...? అన్నారు. కుక్కలు మత్తుగొ్రరుతై.. పట్టించుకోవద్దు.. నాడు ఆంధ్రాబాబుల బూట్లు మోసి తెలంగాణ ఉద్యమానికి అడ్డుపడ్డ రైఫిల్‌రెడ్డి కేసీఆర్‌కు పిండం పెడుతా అంటుండు.. మీరే నిర్ణయించండి.. ఎవరికి పిండం పెట్టాలో. ఇప్పుడిప్పుడే ఆకలి, వలసల చావులు బంద్ అయినయ్. కాపోన్ని కాబట్టే, ఎవుసం తెలుసు కాబట్టే రైతుల గోసలు తీరేందుకు అడుగులు వేస్తున్నాం... నాడు అన్నదాతలు పటాకుల్లా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే పురుగుల మందు తాగి చనిపోయారు. ఓట్ల కోసం లంగ మాటలు చెప్పం... కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా రూ.2 వేల పెన్షన్ ఇస్తే ముక్కు నేలకు రాస్తా. నీటి తీరువ లేదు.. 24 గంటల నాణ్యమైన కరెంటు, పెట్టుబడి కోసం రైతుబంధు, దురదృష్టవ శాత్తు రైతు చనిపోతే రైతుబీమా అందిస్తున్న ఏకైక సర్కార్ బిఆర్ఎస్సే అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7500 కొనుగోలు కేంద్రాలు పెట్టి చివరి గింజ వరకు ధాన్యం కొంటున్నం...రైతులింకా బాగుపడాలే.. అప్పుడే అందరు మంచిగుంటారు. పంజాబ్‌ను తలదన్నే రీతిలో నేడు పంటలు పండుతున్నాయంటే ఇది కేసీఆర్ ప్రభుత్వ కృషి కాదా...? అని అన్నారు. ఒకనాడు ప్లానింగ్ కమీషన్ రిపోర్ట్‌లో తెలంగాణ అంటే కరువు ప్రాంతమని, వెనుకబాటుకు గురికాబడ్డ ప్రాంతమని, వడ్లు పండవనే పేరుండే.. ఇప్పుడు భూమి మోయలేని పంట పండుతుంది. 24 గంటల కరెంటు ఇక్కడ ఇస్తుంటే ఒకడొచ్చి మూడు గంటలంటడు.. ఇంకోకడు వచ్చి ఐదు గంటలంటడు.. ధరణితో భూ సమస్యలన్నీ పోయినయ్.. దాన్ని తీసేస్తమంటరు.. ప్రజలు ఆలోచించాలే... పాలించే బర్రెనమ్మి దున్నపోతును కొనుక్కుంటారా... అని. జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తూ ఏటా పదివేల మంది డాక్టర్లను తయారు చేస్తున్నాం. కొత్త జిల్లాకో నవోదయ పాఠశాల ఉండాలని పార్లమెంట్ చట్టంలోనే ఉంటే ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వలే. అలాంటిబీజేపికి ఒక్క



ఓటు కూడా వేయద్దన్నారు. కేసీఆర్ కాపోడు.. ఎవుసం తెలిసినోడు... అంతకుమించి జగమొండి.. మోటార్లకు మీటర్లు పెడితే పైసలిస్తమన్నరు. తల తీసినా సరే... మోటార్లు పెట్టనియ్యలే. రూ.25 వేల కోట్లు ఆపి్రరు.. అయినా మోటార్లకు మీటర్లు పెట్టనియ్య. బిఆర్ఎస్‌ను కాదని ఇంకో పార్టీకి ఓటేస్తే మళ్లీ మొదటికే వస్తది. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఉన్నత విద్యావంతుడు... నాతోనే ఉంటడు. ముత్తిరెడ్డిని మించి మంచి పని చేస్తడని అనిపించుకుంటడు.. భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు తీసుకువస్తం, చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తాం.. తపాస్‌పల్లి నుండి పైప్‌లైన్ వేసి కరువు ఇటు వైపు చూడకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నాల లక్ష్మయ్య, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రాజయ్య, రఘోత్తంరెడ్డి, బోడకుంటి వెంకటేశ్వర్లు, మండల శ్రీరాములు, రాజలింగం, జమునా శ్రీధర్‌రెడ్డి, బాల్‌నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీజేపి బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మకండి

దౌల్తాబాద్, తొగుట నవంబర్ 18, మనం న్యూస్‌: బూటకపు హామీలతో గెలిచిన బిఆర్ఎస్, బీజేపి నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం తొగుట మండలం ఎల్లారెడ్డిపేట, తుక్కాపూర్, కాన్గల్, లింగంపేట గ్రామాల్లో పాల్గొని మాట్లాడారు. అదనపు టిఎంసి కాలువ నిర్మాణం కోసం భూ సేకరణ సమయంలో తుక్కాపూర్ గ్రామస్తులకు సబ్‌స్టేషన్ సమీపంలో 250 గజాల స్థలం, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిస్తామని మాట ఇచ్చి సంతకాలు చేయించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఇచ్చిన హామీని అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవర్చని ఎమ్మెల్యేకు ప్రజలు బుద్ధి చెప్పాలని సూచించారు. మండలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంత మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించారో సమాధానం ఇవ్వాలని, నిరుద్యోగ భృతి, పెండింగ్‌లో ఉన్న నిర్వాసితుల పరిహారాలు అందించకుండా తాత్సారం చేస్తున్నారని, మల్లన్న సాగర ప్రారంభోత్సవ కార్యక్రమంలో వంద కోట్లు ఇచ్చేయండని చెప్పిన సీఎం కేసీఆర్ ఇంత వరకు వారికి న్యాయం చేయలేదని ఎద్దేవా చేశారు. బూటకపు మాటలతో ప్రజలను మోసం చేస్తున్న బీజేపి, బిఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలని కోరారు. గడీల పాలన పోవాలని, ప్రజల వద్దకే పాలన అందించే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, బిఆర్ఎస్ గెలిస్తే ప్రజలకు మరిన్ని కష్టాలు తప్పవన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుభరోసా ద్వారా ఉచిత విద్యుత్, రూ .2 లక్షల రైతు రుణమాఫీ, ప్రతి ఏటా పట్టాదారులకు రూ. 15 వేలు కౌలు రైతులకు రూ. 12 వేలు, గృహజ్యోతి పథకం ద్వారా మహిళలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ. 2500ల చేయూతతోపాటు ఆరోగ్యశ్రీ ద్వారా ఏటా రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్ల స్థలాలు లేని వారికి ఉచితంగా 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మిస్తామన్నారు. పేద ప్రజలకు న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధధ్యక్షులు అక్కం స్వామి, నాయకులు నరేందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల స్వామి, బి. స్వామి, ఎం. స్వామి, ఎస్. కొండల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**–మిరుదొడ్డిలో....** బిఆర్ఎస్ బిజేపి పార్టీల నాయకులు ఒకేతాటికి చెందిన నాయకులని తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించారు. కాంగ్రెస్‌కు మద్దతుగా భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. మద్యపాన రహిత తెలంగాణ నిర్మాణం కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గ్రామాల్లో పబ్బులు ఏర్పాటు చేయాలనడం సిగ్గుచేటన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లోపించడానికి సీఎం కేసీఆరే కారణమన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ అని, ఇచ్చిన తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చడానికి ప్రతి ఒక్కరు చేయి గుర్తుకు ఓటేయాలని సూచించారు. సీఎం కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చెరుకు శ్రీనివాస్‌రెడ్డి తండ్రి ముత్యంరెడ్డి ఆశయ సాధనకు దుబ్బాక నియోజకవర్గ ప్రజలు చేయి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపించినట్లయితే తనతండ్రి ఆశయ సాధన కోసం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి నటరాజన్, మండల పార్టీ



అధ్యక్షులు మద్దెల రాజేశం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూమాగౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### ప్రచారంలో శ్రీనివాస్‌రెడ్డి సతీమణి

దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా దూసుకెళ్తున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి ఆయన సతీమణి అర్పితరెడ్డి అండగా నిలుస్తున్నారు. శనివారం రోజున ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాక పట్టణంలోని చేనేత సంఘంలో ఆమె కార్మికులతో ముచ్చటించిన అనంతరం పట్టణంలోని ఆయా వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఉంటుందని, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వినియోగం ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరు ఈసారి ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి బీజేపి, బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు.



# గులాబీల జెండలమ్మో



## -లక్షన్నర మెజార్టీ ఇవ్వాలంటూ ప్రచారం

## -ఉదయం, సాయంత్రం వేళల్లో ఇంటింటికి

సిద్దిపేట, నవంబర్ 18, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా జరుగుతున్న ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతుంది. ఉదయం ఇంటింటికి తిరుగుతూ గడపగడపను తడుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారంలో డప్పు చప్పుళ్ళు, డిజె పాటలు, గులాబీ జెండాలతో ప్రజలందరూ పాల్గొనడంతో బిఆర్ఎస్ పార్టీకి కొత్త ఊపునిస్తుంది. హరీష్‌రావు చేసిన అభివృద్ధి, పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు లబ్ధి పొందడంతో నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగు లేకుండా పోయింది. వార్ వన్‌సైడ్ అయినప్పటికీ బంపర్ మెజార్టీయే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రచారంలో జోరును పెంచారు. ప్రతి ఇంటికి వెళ్లి మంచి చెడులను, బాగోగులను తెలుసుకుంటూ వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రజలతో మమేకమై ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. శనివారం పట్టణంలోని 02, 25, 26, 40, 42 వార్డులలో ప్రచారాన్ని మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు అధ్యక్షతన కొనసాగించారు. ఈ సందర్భంగా రాజనర్సు మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధి పథాన ముందుకు సాగుతుందని కుటుంబంలోని ఇంటి పెద్దగా హరీష్‌రావు ముందుండి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నాడని, సిద్దిపేటను రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపాడన్నారు. ప్రచారంలో హరీష్‌రావు పాటలకు కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలతో కలిసి రాజనర్సు చిందేసి ఉత్సాహం నింపారు. ప్రచారానికి ముందుగా 26వ వార్డులోని అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వరాలయంలో హరీష్‌రావు భారీ మెజార్టీతో గెలవాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దిపేటలో ప్రముఖ వైద్యులు డా. రమాదేవి, రాంచందర్‌రావు దంపతులను డా. చంద్రారెడ్డిని కలిసి సిద్దిపేట అభివృద్ధిపై ప్రచురించిన పుస్తకాలను, కరపత్రాలను అందించి ఓటు వేయాలని కోరారు. రెండవ వార్డులోని హనుమాన్ నగర్‌లో ఎంబిసి కులాల్లో ఒకటైన మొండి బండ కుల సంఘం, 40వ వార్డులో ధీకొండ మైసమ్మ పద్మశాలి సంఘం, సిద్దుల కులసంఘం సభ్యులు తమ ఓట్లన్నీ మంత్రి హరీష్‌రావుకే అంటూ ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్లు గుండ్ల యోగేశ్వర్, కెమ్మసారం ప్రవీణ్, తాడూరి సాయీశ్వర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు చిప్ప ప్రభాకర్, గుండు రవితేజ, డా. సతీష్, ఎంబిసి రాష్ట్ర అధ్యక్షులు కర్ణం రమేష్, పట్టణ కుల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, సిద్దుల కుల సంఘం అధ్యక్షులు సిలువేరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### -సిద్దిపేట రూరల్‌లో....

ప్రతి గ్రామంలో అన్ని రకాల అభివృద్ధులను చేసి ప్రజలకు అందుబాటులో ఉండి పని చేసే నాయకుడైన హరీష్‌రావుకు ఓటు వేసి గెలిపించాలని సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట రూరల్ మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నిక ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సిద్దిపేటలో అభివృద్ధి జరిగిందన్నారు. బుస్సాపూర్ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లందరూ తప్పనిసరిగా తమ ఓటును హక్కును వినియోగించుకొని 1 లక్ష 50 వేల మెజార్టీని హరీషన్నకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సదాశివరెడ్డి, ఎంపిపి శ్రీదేవి, జెడ్పిటిసి కోటగిరి శ్రీహరి గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపిపి ఎర్ర యాదయ్య, ఎంపిటిసి ఎర్ర ఎల్లం , పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### -నారాయణరావుపేట మండలంలో..

ఎన్నికలు రాగానే కొత్తకొత్త నాయకులు కనిపిస్తారని, ప్రజలు అందరినీ గమనించి మీ వెంట ఉండి అభివృద్ధి చేసే నాయకుడు మంత్రి హరీష్‌రావుకు ఓటేయాలని నారాయణరావుపేట ఎంపిపి బాలకృష్ణ, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోనయ్యగారి ఎల్లయ్యలు అన్నారు. నారాయణరావుపేట మండలం బంజేరుపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కష్టాలు తప్పవని, బీజేపికి ఓట్లు వేస్తే మోటార్లకు మీటర్లు పెట్టడం ఖాయమన్నారు. పని చేసే ప్రభుత్వాన్ని దీవించాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఆంజనేయులు, వైస్ ఎంపిపి సంతోష్‌కుమార్, సర్పంచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.








### -చిన్నకోడూరులో...

మేడిపల్లి, చౌడారం గ్రామాలలో గులాబీ గుభాలించింది. ఇంటింటి ప్రచారంతో గులాబీ దళం పోటెత్తి బిఆర్ఎస్ ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎంపిపి మాణిక్యరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణశర్మ ఓట్లను అభ్యర్థించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీ పొందిన వ్యక్తిగా హరీష్‌రావును నిలబెట్టాలన్నారు. లక్షా యాభైవేల మెజార్టీ అందించి రికార్డు బద్ధలు కొట్టాలని పిలుపునిచ్చారు. ఓట్లప్పుడే వచ్చే ఇతర పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని, అందరికీ అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు హరీష్‌రావుకే ఓటేయాలన్నారు. రోడ్ షో, డాన్స్‌లతో గ్రామాలు కొత్త పుంతను తొక్కాయి. మేడిపల్లిలో మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ ముక్కిస సత్యనారాయణరెడ్డి హరీష్‌రావు పాటలకు చేసిన డాన్స్ అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వంగ సరిత సంపత్, పెండ్యాల అనిత బాలయ్య, నాయకులు పరకాల మల్లేశం గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, వైస్ ఎంపిపి కీసరి పాపయ్య, ఎంరెడ్డి భూంరెడ్డి, సొసైటీ ఛైర్మన్‌లు సదానందం, కనకరాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

### -నంగునూరులో...

మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామంలో శనివారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ రాగుల సారయ్యలు మాట్లాడుతూ హరీష్‌రావుకు ఈసారి 1 లక్ష 50 వేల మెజార్టీ రావడం ఖాయమన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత బిఆర్ఎస్‌దే అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, వేముల వెంకట్‌రెడ్డి, రామచం ద్రారెడ్డి, సర్పంచ్, యువజన నాయకులు శ్రీకాంత్ యాదవ్, గోవిందారం రవి పాల్గొన్నారు.





























# బీజేపితోనే అభివృద్ధి సాధ్యం

దౌల్తాబాద్, నవంబర్ 18, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీజేపితోనే సాధ్యమవుతుందని దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాయిపల్లి, దీపాయంపల్లి, శేర్‌పల్లి, బందారం, నర్సంపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో యువతకు ఉద్యోగాలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, కేసీఆర్‌కు మద్యంపై ఉన్న ధ్యాస యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో లేదన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గత తొమ్మిదేళ్లలో దుబ్బాక నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో తెలియజేయాలన్నారు. గ్రామాల కోసం కేంద్ర ప్రభుత్వం నిదులు మంజూరు చేయడంతోనే గ్రామాల్లో నూతన ఒరవడి నెలకొందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నిదులను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చెప్పుకోవడం సరికాదన్నారు. తాను గెలిచిన మూడేళ్లలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేసి మళ్లీ మీ ముందుకు రావడం జరిగిందని, తనను ఆశీర్వదించి గెలిపించినట్లయితే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. రేషన్ కార్డులు ఇవ్వని కేసీఆర్ సన్న బియ్యం ఇస్తానంటూ మాయమాటలు చెబుతున్నాడని, మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకం ఎవరికి ఇవ్వలేదు కానీ ప్రధాని మోదీ ఎస్సీ వర్గీకరణ ఆమోదం తెలిపారని, దళితుల చిరకాల వాంఛను నెరవేర్చబోతున్నారని పేర్కొన్నారు. పేదలకు ఇచ్చే ఆసరా పింఛన్‌లు ఇవ్వడం ఇవ్వడం చేతకాదు కానీ మళ్లీ అధికారంలోకి వస్తే రూ. 5 వేలు పెంచుతామని తెలపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆయా గ్రామాల్లో వివిధ పార్టీలకు చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు బీజేపిలో చేరగా వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పంచం స్వామి, కొత్త సురేందర్‌రెడ్డి, లావణ్య నరసింహారెడ్డి, బీజేపి మండల అధ్యక్షులు పోతరాజు కిషన్, ఉపాధ్యక్షులు గడ్డమీద స్వామి, బీజేపి సీనియర్ నాయకులు కుమ్మరి నర్సింలు, రామస్వామి గౌడ్, భూపాల్‌రెడ్డి, సత్యనారాయణ గౌడ్, నరసింహారెడ్డి, ముత్యాల శ్రీనివాస్, ప్రసాద్‌రావు, రంజిత్ గౌడ్, బూత్ అధ్యక్షులు రమేష్ గౌడ్, రమేష్, ప్రవీణ్, గణేష్, మల్లేశం, గణేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.





–పార్టీలోకి చేరికలు

ప్రత్యక్ష రాజకీయాల్లోకి యువత వచ్చినపుడే సమాజం బాగుపడుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. శనివారం అక్బర్‌పేట భూంపల్లి మండలం చిన్న నిజాంపేట గ్రామానికి చెందిన యువకులు బీజేపిలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీకలోకి ఆహ్వానించారు. మూడేళ్లలో జరిగిన అభివృద్ధి చూసి బీజేపిలో తాము చేరడం జరిగిందని యువత తెలిపారు. నిరుద్యోగులతోపాటు పేద ప్రజల సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన రఘునందన్‌రావును మరోసారి గెలిపిస్తామని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మహేష్, స్వామి, రాకేష్, రాజు, కరుణాకర్, రాజు, స్వామి, శ్రీరామ్, రమేష్, శ్రీకాంత్, సాయి, ప్రశాంత్, సుధీర్, హేమంత్, భాస్కర్, రాజశేఖర్ పాల్గొన్నారు.











# అభివృద్ధి చేసిన వారిని ఆదరించండి

### -ప్రతిపక్షాలకు ఓటేస్తే మురిగిపోతాయి

### -ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

కొండపాక, నవంబర్ 18, మనం న్యూస్‌ః ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఎన్నడూ కనబడకుండా ఎన్నికల సమయంలో కనబడు నాయకులకు ఓటు వేస్తే మురిగిపోతాయని ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. కేసీఆర్‌కు మద్ధతుగా శనివారం మండలంలోని కొండపాక, తిమ్మారెడ్డిపల్లి, రవీంద్రనగర్, వెలికట్ట, జప్తినాచారం, దమ్మక్కపల్లి, దుద్దెడ గ్రామాల్లో బిఆర్ఎస్ రోడ్ షో నిర్వమించారు. డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల ప్రశాంత్‌లతో కలిసి ప్రతాప్‌రెడ్డి రోడ్ షోలో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపాడన్నారు. గ్రామాలు పట్టణాలుగా మారాయని తెలిపారు. కేసీఆర్‌కు ఈసారి భారీ మెజార్టీ ఇచ్చి మూడోసారి ముచ్చటగా సీఎంగా చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. కల్లబొల్లి మాటలు చెబుతూ వస్తున్న నాయకులను నమ్మకూడదన్నారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో మహిళలు బోనాలు, డప్పు చప్పుళ్లతో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఆరెపల్లి



మహదేవ్, జెడ్పిటిసి సభ్యురాలు అశ్విని, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు చిట్టి మాధురి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సాయిబాబా, తెరాస మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్, రైతుబంధు కో ఆర్డినేటర్ దుర్గయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్‌రావు తదితరులు ఉన్నారు.

## కేసీఆర్ మాయమాటలు నమ్మి మోసపోవద్దు

### -ఈటల రాజేందర్ కోడలు శమిత



ములుగు, నవంబర్ 18, మనం న్యూస్‌ః ప్రజలను తప్పుదోవ పట్టించడానికి తన స్వార్ధ ప్రయోజనాల కోసం పాకులాడే కేసీఆర్ మాయమాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ కోడలు శమిత అన్నారు. శనివారం ములుగు మండం తునికి బొల్లారం గ్రామంలో బీజేపి జిల్లా మోర్చ కార్యదర్శి మన్నె శ్రీనివాస్, మండల అధ్యక్షులు రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన యాదగిరితో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్‌కు ధీటుగా నిలబడే వ్యక్తిని, ఆయనను ఓడించగలిగే సత్తా ఉన్న వ్యక్తి కేవలం ఈటల రాజేందర్ మాత్రమే అన్నారు. కేసీఆర్ చేస్తున్న అవినీతి అక్రమ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఈటల రాజేందర్‌కు మనమంతా అండగా నిలిచి ఈసారి గజ్వేల్‌లో కేసీఆర్‌ను గద్దె దించి ఈటల రాజేందర్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈటల రాజేందర్‌ను గెలిపించినట్లయితే అభివృద్ధి సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## యాదవ అమర జవాన్ల చరిత్ర పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

సిద్దిపేట అర్బన్, నవంబర్ 18, మనం న్యూస్‌ః చైనా సైనికులు భారతదేశంలో చొరబడడానికి చేసిన ప్రయత్నాలను ఎదురొడ్డి నిలిచి ప్రాణాలు కోల్పోయిన 114 మంది యాదవ అమర జవాన్ల చరిత్రను ఏ పాఠ్యపుస్తకాలలో చేర్చకపోవడం చాలా బాధాకరమని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మామిళ్ల ఐలయ్య యాదవ్, యూత్ అధ్యక్షులు బొల్లు రామ్ యాదవ్‌లు అన్నారు. శనివారం యాదవ అమర జవాన్లకు రంగధాంపల్లి అమరవీరుల విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1962 నవంబర్ 18న దేశ ప్రజలు దీపావళి జరుపుకుంటున్న వేళ ఐదువేల మంది చైనా సైనికులు దేశంలో చొరబడడానికి చేసిన పన్నాగాలను తిప్పికొట్టి 114 మంది యాదవ జవాన్లు అమరులయ్యారన్నారు. తమ వద్ద ఎలాంటి ఆయుధ సంపత్తి లేకపోయినా ప్రాణాలను లెక్కచేయకుండా ఎదురునిలిచి వారిని నిలువరించారన్నారు. అలాంటి వారి జీవిత చరిత్రను పాఠయపుస్తకాల్లో చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పయ్యావుల శ్యామ్ యాదవ్, తెల్జూరి శ్రీనివాస్ యాదవ్, రమేష్, సతీష్, నరేష్, అజయ్, ఎక్కలదేవి నర్సింలు, మామిళ్ల రాము, రాజబోయినపరశురాములు, బండ్లు తిరుపతి యాదవ్, ఆవుల ఆనంద్ యాదవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటును అమ్ముకుంటే భవిష్యత్తు అధోగతే

### ఖాదిజ్ఞాసి సత్యనారాయణ గోల

దుబ్బాక, నవంబర్ 18, మనం న్యూస్‌ః ఎన్నికల్లో రాజకీయ నాయకుల ధనప్రలోభానికి ఓట్ల కొనుగోలుకు పాల్పడుతారని, ఎవరైనా ఓట్లను అమ్ముకున్నట్లయితే వారి భవిష్యత్తు అధోగతే అని జై భరాత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాదిజ్ఞాసి సత్యనారాయణ గోల అన్నారు. శనివారం ఆయన దుబ్బాకలో మాట్లాతూ ఎన్నికల్లో రాజకీయ నాయకులు డప్పు ఎరగా చూపిన దానికి ఆశపడితే ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమన్నారు. ధనప్రవాహం వెల్లువలా ప్రవహిస్తున్న ప్రస్తుత ఎన్నికల వ్యవస్థ ద్వారా నిరుపేద వర్గాలు చట్టసభల్లోకి అడుగుపెట్టగలమని కనీస కలలోనైనా ఊహించే పరిస్థితి లేదన్నారు. నాటి జాతీయ నాయకులు ఇలాంటి ప్రజాస్వామ్యాన్ని కోరుకోలేదని, స్వతంత్ర ప్రజాస్వామ్యంలో ప్రజలు తమకు నచ్చిన నాయకున్ని ఎన్నుకునే అవకాశం కల్పించారన్నారు. కావున ఎవరు



కూడా తమ ఓటును నోటుకు అమ్ముకోవద్దని, అమ్ముకున్నట్లయితే ఐదేళ్ల భవిష్యత్తును నాశనం చేసుకున్నవారే అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో జైభారత్ జస్ట్ ఓట్ క్యాపెయిన్ రాష్ట్ర కార్యదర్శి వీరయ్య, ఇమ్మయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి బీజేపి నాయకుల చేయూత

మిరుదొడ్డి, నవంబర్ 18, మనం న్యూస్‌ః ఇటీవల మిరుదొడ్డి గ్రామంలో రహీమొద్దీన్ కూతురు మృతి చెందిన విషయం తెలుసుకొని బీజేపి నాయకులు శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేపి నాయకులు లింగాల సదానందరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం మిరుదొడ్డికి చెందిన రహీమొద్దీన్ కూతురు చనిపోవడం చాలా బాధాకరమన్నారు. ఆర్ధిక సాయంగా 25 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఆయన వెంట బీజేపి నాయకులు నర్సింహారెడ్డి, రాములు, రమేష్, రాజిరెడ్డి, ప్రభాకర్, రాజుతోపాటు తదితరులు ఉన్నారు.

## బ్రిక్స్ తయారీ యంత్రం దొంగిలించిన దుండగులు



మిరుదొడ్డి, నవంబర్ 18, మనం న్యూస్‌ః గుర్తు తెలియని దుండగులు సిమెంట్ ఇటుక బ్రిక్స్ తయారు చేసే మోటార్‌ను దొంగిలించిన సంఘటన మిరుదొడ్డి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు వల్లకొండ సంజీవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాను సిమెంట్ బ్రిక్స్ తయారు చేసే మిషన్‌ను పొలం వద్ద ఉండడంతో దానికి సంబంధించిన మోటార్‌ను గత రెండు రోజుల క్రితం గుర్తు తెలియని దుండగులు దొంగిలించారన్నారు. యంత్రం సుమారు రూ.25 వేల విలువ గలదన్నారు. ఈ విషయంపై మిరుదొడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దుండగులను శిక్షించి తగిన న్యాయం చేయాలని బాధితుడు కోరారు.

## వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం



కొండపాక, నవంబర్ 18, మనం న్యూస్‌ః మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డికి మద్ధతుగా ప్రచారం చేస్తూ ఓటర్లు తమ విలువైన ఓటును నర్సారెడ్డికి వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మండల కేంద్రమైన కొండపాక, దమ్మక్కపల్లి, సిరిసినగండ్ల, ఖమ్మంపల్లి, మర్పడగ, దుద్దెడ, బందారం, అంకిరెడ్డిపల్లి గ్రామాల్లో కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగారావు పాల్గొన్నారు.

# మెజార్టీ అంతా మ్యాచ్ ఫిక్సింగ్



-అక్రమాలకిక తెర

-బహుజన బిడ్డ చక్రధర్‌ను గెలిపించండి

-బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్





సిద్దిపేట, నవంబర్ 18, మనం న్యూస్ ప్రతినిధిః ఎన్నిక ఎన్నికకు మెజార్టీ పెరుగుతుంది.. ప్రజల్లో ఉన్న పలుకుబడికి నిదర్శనం... అంటూ సాగుతున్న ప్రచారమంతా ఉట్టిదేనని, హరీష్‌రావు ప్రతిపక్ష పార్టీలో కుదుర్చుకున్న మ్యాచ్‌ఫిక్సింగ్‌లో భాగంగానే ఈ తతంగమంతా నడుస్తోందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ అన్నారు. ప్రతిపక్షాలను గుప్పిట్లో పెట్టుకొని సిద్దిపేటలో తనకు అనుకూలంగా ఉండే వారికే టికెట్లు ఇప్పించుకొని మెజార్టీ గేమ్‌ను ఆడుతున్నాడని, ఇక ఆ ఆటలు సాగబోవన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారంనాడు సిద్దిపేట బిఎస్పీ అభ్యర్థి గాదగోని చక్రధర్ గౌడ్‌కు మద్ధతుగా సిద్దిపేటలో ప్రచారం నిర్వహించారు. మొదటగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి అనంతరం మాట్లాడారు. సిద్దిపేటలో హరీష్‌రావు దౌర్జన్యాల నుండి విముక్తి అయ్యే రోజు త్వరలో రాబోతుందన్నారు. పోలీస్, రెవెన్యూ వ్యవస్థలను గుప్పిట్లో ఉంచుకోవడం, ఎవరైనా ముందుకొచ్చి ప్రశ్నిస్తే వారిని కొనడం, లేదంటే వారి వ్యవస్థను నిర్వీర్యం చేయడం జరుగుతూ వస్తుందని, పరిస్థితులన్నీ అందరూ తెలుసుకున్నారని, దొరల చేతుల్లో నుండి రాజ్యాన్ని బహుజనులకు అప్పగించడమే లక్ష్యంగా టికెట్‌ను చక్రధర్‌గౌడ్‌కు ఇచ్చామన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయంగా ఓటు వేసి సర్వాయి పాపన్న వారసున్ని ఈ ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ప్రజా కార్యక్రమాల పట్ల నిజాయితీ, సేవాభావం ఉన్న నిఖార్సైన వ్యక్తులకు ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల టికెట్లు ఇచ్చామని, ఈసారి ఎన్నికల్లో డబుల్ డిజిట్ మార్కును దాటబోతున్నామన్నారు. ప్రాజెక్టుల పేరుతో దోచుకున్న అవినీతి సొమ్మంతా బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల వద్దే ఉందని, సినిమా ఫైనాన్స్‌లు, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో వందల కోట్లు సంపాదిస్తున్నారన్నారు. డబ్బు వారిదగ్గరుంది... ప్రజాబలం మా దగ్గరుంది.. గెలుపు ముమ్మాటికీ మాదేనన్నారు. ప్రజల కోసం పోరాడే నాయకులకు అవకాశం ఇచ్చామని, సిద్దిపేటలో చక్రధర్‌గౌడ్‌ను అణిచివేసేందుకు ఎన్ని కుట్రలు చేశారో అందరికీ తెలుసన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో బిఎస్పీ పోటీ ట్రైలర్ మాత్రమే అని, రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల్లో, మిగిలిన ఎన్నికల్లో బిఎస్పీ క్రియాశీలక పాత్ర పోషించబోతుందన్నారు. దొరల చేతిలో బంధీ అయిన అధికారాన్ని బహుజనులకు అప్పగించడమే లక్ష్యంగా బిఎస్పీ పని చేయబోతుందన్నారు.

## అలరించిన ఆటా పాట

సిద్దిపేట రూరల్, నవంబర్ 18, మనం న్యూస్ః ప్రతినిత్యం పుస్తకాలతో బిజీబిజీగా గడిపే విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. నృత్యాలతో, పాటలతో ఉత్సాహాన్ని నింపారు. ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో కొత్తగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ రెండవ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ డా. వి.పి. రాజు, ఆయా విభాగాధిపతులు పాల్గొన్నారు.







-గౌతమ్ మోడల్ స్కూల్‌లో...

సిద్దిపేట పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. పండిట్ జవహర్‌లాల్ ప్రాముఖ్యతను వివరిస్తూ ఉపన్యాసాలు, వ్యాసరచన పోటీలు, ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విద్యాసాగర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదు

### సిద్దిపేట బీజేపి అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి



నంగునూరు, నవంబర్ 18, మనం న్యూస్ః పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని, ఈసారి ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు చెక్ పెట్టి హరీష్‌రావును ఓడించాలని బీజేపి సిద్దిపేట జిల్లా అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నంగునూరు మండలంలోని దర్గాపల్లి, బద్దిపడగ, సిద్ధన్నపేట, రాంపూర్ గ్రామాల్లో బీజేపి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆమట్లాడుతూ హరీష్‌రావు మాయమాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరూ బాగపడలేదని విమర్శించారు. తెలంగాణ సీఎం అమరులైన కుటుంబాలు శోకంతో కుమిలిపోతుంటే కేసీఆర్ మాత్రం అందినంత దోచుకుంటున్నాడన్నారు. పేద ప్రజల కష్టాలు పట్టని బిఆర్ఎస్‌ను ఈసారి ఇంటికి పంపాలన్నారు. కేంద్రంలోని బీజేపి ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చేస్తున్నారని, బీజేపితోనే సంపూర్ణాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ ఎన్నికల్లో హరీష్‌రావుకు ఓటమి రుచి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపి అధ్యక్షులు బెదురు కుమారస్వామి, నాయకులు పేరా తిరుపతిరావు, వాసర యాదమల్లు, వేముల రత్నాకర్‌రెడ్డి, బండి సతీష్, గట్టు రవి, బొల్లు తిరుపతి, చిక్కుడు శ్రీనివాస్, కలకుంట్ల స్వామి, వెంకట్రాంరెడ్డి, కృష్ణమాచారి, వస్పరి స్వామి పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు




సిద్దిపేట, నవంబర్ 18, మనం న్యూస్ ప్రతినిధిః విద్యార్థి దశలోనే న్యాయ వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా జడ్జిలు రఘురామ్, మురళీమోహన్, స్వాతిలు అన్నారు. శనివారం పట్టణంలోని రవీంద్ర పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి విద్యార్థులకు న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించారు. అనంతరం బాలల దినోత్సవం రోజున పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికేట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హరికిషన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు మద్ధతుగా బీడీ టేకేదార్ల ఏకగ్రీవం



గజ్వేల్, నవంబర్ 18, మనం న్యూస్ః గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కే సీఆర్‌కు మద్ధతుగా బీడి టేకేదారులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. శనివారం ఏకగ్రీవ తీర్మాన కాపీని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి అందించారు. గజ్వేల్ నియోజకవర్గ బీడి టేకేదారులు మరోసారి సీఎం కేసీఆర్‌ను గెలిపించుకుంటామన్నారు. ప్రజల కోసం నిరంతరం అభివృద్ధికి పాటుపడుతున్న బిఆర్ఎస్‌కు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టేకేదారు రాష్ట్ర ప్రెసిడెంట్ నర్సింలు, కార్మికులు శ్రీనివాస్, బుజ్జ రాజు, బోనాల రాజేశం, సాయిబాబా, మురళి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సర్పంచ్ చేయూత



జగదేవ్‌పూర్, నవంబర్ 18, మనం న్యూస్ః మండల పరిధిలోని పలుగుగడ్డ గ్రామానికి చెందిన లోకుల మల్లయ్య ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ రాజేశ్వరి రవి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందించారు. వారి వెంట గ్రామస్తులు నర్రా ఇస్తారి, గ్రామ కో ఆప్షన్ సభ్యులు కనకయ్య, గువ్వ రమేష్, బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు లింగాల కనకయ్య, యూత్ అధ్యక్షులు చెక్కల కృష్ణ, గ్రామ ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షులు ఆరుముళ్ల నాగరాజు, యూత్ అధ్యక్షులు చెక్కల కరుణాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

### -గజ్వేల్‌లో ఈటల రాజేందర్‌దే గెలుపు



జగదేవ్‌పూర్, నవంబర్ 18, మనం న్యూస్: బిఆర్ఎస్ అవినీతి పాలనను అంతమొందించడానికి గజ్వేల్‌లోని ప్రతి బీజేపి కార్యకర్త ఒక సైనికునిలా పని చేయాలని బీజేవైయం మండల అధ్యక్షులు గుర్రం శ్రీధర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని తీగుల్, మునిగడప గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఇంచార్జ్ సంతోష్ , మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి హాజరై బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్ధతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపి సంక్షేమ పథకాలు, బీజేపి మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. ఈటల రాజేందర్ గెలుపు ద్వారా గజ్వేల్ ప్రజలకు అవినీతి పాలన నుండి విముక్తి లభిస్తుందని, ఇందుకు ప్రజలు సైతం సుముఖంగా ఉన్నారని, ఈసారి గజ్వేల్‌లో ఈటల రాజేందర్‌దే గెలుపు అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, వెంకటేష్, కొట్టాల మల్లేష్, హరికృష్ణ చారి, లంబ నాగరాజు, మహేష్‌చారి, శ్రీకాంత్, నర్రాబాలు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### -గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి



ములుగు, నవంబర్ 18, మనం న్యూస్: గజ్వేల్‌తోపాటు రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన ములుగులో పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గుప్త, మాజీ ఎంపిపి అధ్యక్షులు వెంకటమారెఇడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీనులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరోసారి కేసీఆర్‌ను గెలిపిస్తే అసైన్డ్ భూములన్నీ లాక్కుంటాడని, ప్రజా ధనాన్ని, ప్రభుత్వ భూములను పూర్తిగా మాయం చేస్తాడన్నారు. మాయమాటలతో కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నాడని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. బిఆర్ఎస్ పాలనతో విసుగుచెందిన ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని, ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రాజు, కొండ నర్సింలు, కొండల్‌రెడ్డి, బుడిగె సంజీవులు, నదితోపాటు ఉన్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్‌లు అమ్ముకున్న బిఆర్ఎస్ నేతలు



గజ్వేల్, నవంబర్ 18, మనం న్యూస్: అధికారం తమ చేతిలో ఉంది కదా అని బిఆర్ఎస్ నేతలు కొడకండ్ల గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అమ్ముకున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను నిరుపేల పేర్లను జాబితాలో చేర్చి డబుల్ బెడ్‌రూమ్‌లు వచ్చిన తర్వాత వారికి ఇవ్వకుండా కొడకండ్ల గ్రామ బిఆర్ఎస్ నేతలు ఎంపిటిసి, సీనియర్ నాయకులు రవీందర్‌రావు, గ్రామాధ్యక్షులు భాస్కర్, మండల ప్రజాప్రతినిధులు కలిసి తమ అనుచరులకు దారాదత్తం చేశారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విషయమై నాయకులను నిలదీయగా మా ఇష్టం వచ్చిన వారికి ఇస్తాము, మా ప్రభుత్వం మా ఇష్టం,.... మీ దిక్కున్న చోట చెప్పుకోండి అని వెళ్లారని వాపోయారు. ఈ విషయాన్ని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా న్యాయం జరగకపోవడంతో శనివారం లబ్ధిదారులు విలేకర్లతో తమ గోడు వెల్లబోసుకున్నారు. తమకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు తెలియజేస్తున్నామని, వారికి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పులిమామిడి స్వప్న, జకీరాబేగం, ఎడ్ల సత్తమ్మ, ఎరుకల నరసమ్మ, కళ్యాణి, నరేష్, హాజీముద్దీన్, అన్వర్, ఎరుకల కిష్టయ్య, నడిగోటు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాకర్‌రెడ్డికే మా మద్ధతు

## -ఎంబిసి కులాల ఏకగ్రీవ తీర్మానం

దౌల్తాబాద్, నవంబర్ 18, మనం న్యూస్: దుబ్బాక అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికే మా పూర్తి మద్ధతు ప్రకటిస్తున్నామంటూ ఎంబిసి కులాల ప్రతినిధులు పేర్కొన్నారు. దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో దాసరి కులస్తులు దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా ఎంబిసి కులాల రాష్ట్ర అధ్యక్షులు కర్ణం రమేష్ ఆధ్వర్యంలో కొత్త ప్రభాకర్ సతీమణి మంజుల, జెడ్పిటిసి రోజా రాధాకృష్ణ శర్మ సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో కాంగ్రెస్, బీజేపిలు మన కులాలను నిర్లక్ష్యం చేశాయని, కాని తెలంగాణ సాధించుకున్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ఎంబిసిలుగా గుర్తించి గురుకుల, బిఎస్‌సి కళాశాలల్లో ఎలాంటి ప్రవేశ రుసుము లేకుండా తమ పిల్లలకు విద్యనందిస్తున్నారన్నారు. తమకోసం ఇంతగా పాటుపడుతున్న బిఆర్ఎస్ పార్టీకి ఎల్లప్పుడూ తమ మద్ధతు ఉంటుందన్నారు. కావున ఈసారి ఎన్నికల్లో కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఎంబిసి కులం తరుపున పూర్తి మద్ధతు ఇస్తామని, తమ పూర్తి ఓట్లు బిఆర్ఎస్‌కే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్‌రామలింగారెడ్డి, జెడ్పిటిసి రణం జ్యోతి, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ శ్యామల కుమార్, పార్టీ గ్రామాధ్యక్షులు వేంపల్లి శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

**-ఇంటింటి ప్రచారం..** బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డికి మద్ధతు ఆయన



సతీమణి మంజుల మండలంలోని ఇందుప్రియాల్, చెట్లనర్సంపల్లి, మాచిన్‌పల్లి, లింగాయపల్లి తాండ, గౌడుగుపల్లి, దీపాయపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సంరద్భంగా ఆమెకు మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బీజేపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతులకు 24 గంటల విద్యుత్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రైతుల కోసం పాటుపడే బిఆర్ఎస్ పార్టీ నాయకులను కుట్రలు చేసి ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేయాలని చూడడం సరికాదన్నారు. 60 ఏళ్లలో లేని అభివృద్ధి సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్లలో చేసి చూపించారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న నాయకుడైనా నాడు ముత్యంరెడ్డికి సొంత ఖర్చులతో చికిత్స చేయించిన వ్యక్తి కేసీఆర్ అని, అయినా నేడు ఆయన తనయుడు శ్రీనివాస్‌రెడ్డికి కనీసం మానవత్వం లేదన్నారు. ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన కత్తి దాడిని కనీసం ఖండించాల్సిపోయి విమర్శించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్, బీజేపి పార్టీలు రెండూ ఒక్కటే అని, వారి మాయమాటలకు ప్రజలు మోసపోవద్దని ఆమె సూచించారు.



## రౌడీరాజ్యం పోవాలంటే బీజేపి రావాలి

### -వాడవాడకు బీజేపికి అపూర్వ స్పందన

### -బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్

దుబ్బాక టౌన్, నవంబర్ 18, మనం న్యూస్: భారతీయ జనతా పార్టీ ప్రజల గుండెల్లో ఎప్పుడో గెలిచిందని, బిఆర్ఎస్ నాయకులు బీజేపిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేష్ గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని 13, 14, 15, 17, 18 వార్డుల్లో మున్సిపల్ అధ్యక్షులు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ అనేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ ఏం అభివృద్ధి చెందిందో ప్రజలకు చెప్పాలన్నారు. నేడు జరగనున్న ఎన్నికల్లో ఎంపి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి ఓడిపోతాననే భయంతో ప్రజలను మభ్యపెట్టేందుకు జూటా మాటలు చెప్తున్నారన్నారు. దుబ్బాక ఎమ్మెల్యేగా రఘునందన్‌రావు గెలిచిన తర్వాత రెండున్నరేళ్లలోనే దుబ్బాక ఎంతో అభివృద్ధి చేశారని, కానీ తొమ్మిదేళ్లుగా ఎంపి ఏం చేశాడో బహిరంగంగా ప్రజలకు చెప్పాలన్నారు. బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, బిఆర్ఎస్ అక్రమ అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారన్నారు. కావున ప్రజలంతా ప్రశ్నించే గొంతుకైన రఘునందన్‌రావు కోసమే ఎదురు చూస్తున్నారని, ఈసారి ప్రజలంతా తమ ఓటును కమలం పువ్వు గుర్తుకు వేసి భారీ మెజార్టీతో రఘునందన్‌రావును గెలిపించడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సుంకోజి ప్రవీణ్, రమణారెడ్డి, శ్రీకాంత్ యాదవ్, రమేష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సప్తగిరి, మనోజ్ కుమార్, నిహాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## త్వరలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

### కాంగ్రెస్ మెదక్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్



పాపన్నపేట, నవంబర్ 18, మనం న్యూస్: మరో పదిహేను రోజుల తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, ప్రజల కష్టాలన్నీ తీరుతాయని కాంగ్రెస్ మెదక్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం పాపన్నపేట మండల పరిధిలోని కొత్తలింగాయిపల్లి, రామతీర్థం, నామాపూర్, అబ్లాపూర్, అన్నారం, కుర్తివాడ, గాంధారిపల్లి, జయపురం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుందన్నారు. రుణమాఫీ విషయంలో సీఎం కేసీఆర్ రైతులను మోసం చేశాడని, రైతులను ఆదుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని, మరో 15 రోజుల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, పేద ప్రజలు, రైతుల కష్టాలన్నీ తీరిపోతాయన్నారు. కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఏ డిమాండ్ల కోసమైతే తెలంగాణ కోసం ఉద్యమించామో ఆ డిమాండ్‌లు స్వరాష్ట్రంలోనూ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రా పాలకులు నిధులు ఆంధ్రాకు తరలిస్తున్నారని, ఉద్యమం చేస్తే తెలంగాణ ఏర్పడ్డాక నిధులన్నీ గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లకే తరలించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేయాలని, తెలంగాణ రాష్ట్రమంతా అభివృద్ధి చెందాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలన్నారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, మండల సీనియర్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ గౌడ్, బలవంత్‌రావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి రోల్ మోడల్ గజ్వేల్

### మండల రైతు ప్రధాన కార్యదర్శి లోలాకర్‌రెడ్డి



జగదేవ్‌పూర్, నవంబర్ 18, మనం న్యూస్: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను యావత్ దేశంలోని ప్రజలంతా చూస్తున్నారని, గజ్వేల్ దేశానికే రోల్ మోడల్ అని మండల రైతు ప్రధాన కార్యదర్శి లోలాకర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపిలను ప్రజలు నమ్మి మోసపోవద్దని, ప్రత్యేక తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు చేసి సాధించుకున్నామని, నేడు పరాయి చేతిలో పెడితే సుభిక్షంగా ఉండదన్నారు. రైతులకు దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. కావున ఈసారి ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్‌ను ముచ్చటగా మూడవసారి గజ్వేల్ ఎమ్మెల్యేగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా నిలబెట్టాలని ఆయన ఆకాంక్షించారు.

# ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

**-ఎన్నికల నియమావళి ఉల్లంఘించరాదు**

**-ఎన్నికల పరిశీలకులు అజయ్ వి. నాయక్, దీపక్ మిశ్రా**

సంగారెడ్డి, నవంబర్ 18, మనం న్యూస్: సంగారెడ్డి జిల్లాలో శాసనసభ ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని విధాలా అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు నడుచుకోవాలని ఎన్నికల పరిశీలకులు అజయ్ వి. నాయక్, పోలీస్ ఎన్నికల పరిశీలకులు దీపక్ మిశ్రాలు సూచించారు. శనివారం జిల్లాలో వారు సందర్శించి ఎన్నికల అధికారి కార్యాలయంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు, పోలీస్ అబ్జర్వర్, జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు ఇతర అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా అందుకు లోబడి విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికలకు పూర్తి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకుముందు జిల్లా ఎన్నికల అధికారి డా. శరత్ ఎన్నికల నిర్వహణ, సంసిద్ధత ఏర్పాట్లపై పిపిటి ద్వారా వివరించారు. అదేవిధంగా ఓటర్ల సంఖ్య, స్వీప్ కార్యక్రమాలు , నేటి వరకు సీజ్ చేసిన డబ్బులు, మద్యం తదితర వివరాలు వారికి వివరించారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ రూపేష్ శాంతి భద్రతలకు సంబంధించిన ఏర్పాట్లపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు పవన్‌కుమార్, దీపక్ సింగ్లా, ఎన్నికల వ్యయ పరిశీలకులు నజీమ్ జై ఖాన్, అడిషనల్ కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీకి ప్రజల బ్రహ్మరథం

**-మండల పార్టీ అధ్యక్షులు కేసిరెడ్డి రవిందర్‌రెడ్డి**



జగదేవ్‌పూర్, నవంబర్ 18, మనం న్యూస్: మండలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేసిరెడ్డి రవిందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ మేనిఫెస్టో సంక్షేమ పథకాలను వివరించారు. గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థిగా నర్సారెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తూ ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి నర్సారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని, ఈసారి గజ్వేల్‌తో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జగదేవ్‌పూర్ మండలంలో ఏ గ్రామంలోనూ ఇంటి నిర్మాణం చేయలేదని, కనీసం పేదలకు ఇల్లు కూడా నిర్మించే స్థితిలో బిఆర్ఎస్ లేదన్నారు. నిత్యావసరాల ధరలు పెంచుతూ ప్రజలపై భారం మోపుతూ ప్రజాధనాన్ని బిఆర్ఎస్ దోచుకుంటున్నారు. కావున నియోజకవర్గ అభివృద్ధికై ప్రజలంతా హస్తం గుర్తుకు ఓటేసి నర్సారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి చిరునామా కేసీఆర్

**-కొరివి కృష్ణస్వామి**



జగదేవ్‌పూర్, నవంబర్ 18, మనం న్యూస్: బడుగు బహీన వర్గాల ఆశాకిరణం, గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థి కేసీఆర్ అని కొరివి కృష్ణస్వామి జిల్లా అధ్యక్షులు ధర్మారం సర్పంచ్ రాజు ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో కొంతమంది ముదిరాజ్ నాయకులు ముదిరాజ్‌లంతా ఐక్యంగా ఉన్నామంటూ వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం ముదిరాజ్ కులాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారన్నారు. ముదిరాజులు ఏ ఒక్క పార్టీకి కొమ్ము కాయడం లేదని, స్వార్థ రాజకీయాలు చేసే కుల పెద్దల ముసుగులో ఉండే కొంతమంది నాయకులను హెచ్చరిస్తున్నామన్నారు. రాష్ట్రంలో గజ్వేల్ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, సీఎం కేసీఆర్ గెలుపు కోసం ముదిరాజ్‌లు సైతం ముందుండి నడుస్తారన్నారు. కేసీఆర్ సారథ్యంలో ముదిరాజ్‌లకు పెద్దపీట వేశారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేసి ముదిరాజ్‌ల ఆర్థికాభివృద్ధికి దోహదపడిందన్నారు. గజ్వేల్ ప్రజలకు కేసీఆర్‌పై అభిమానం ఉందని, ఎన్నికల్లో మూడవసారి కేసీఆర్ లక్షమెజార్టీతో గెలవడం ఖాయమన్నారు.

## చింతాప్రభాకర్‌తోనే అభివృద్ధి సాధ్యం

**-19వ వార్డు ఇంచార్జ్ బరాడి శివ**



సదాశివపేట, నవంబర్ 18, మనం న్యూస్:సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి చింత ప్రభాకర్‌తోనే సాధ్యమవుతుందని సదాశివపేట 19వ వార్డు ఇంచార్జ్ బరాడి శివ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ చింత ప్రభాకర్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవ చేయడమే కాకుండా ప్రజల అవసరాలను కూడా తీర్చే వ్యక్తిగా ప్రజా నాయకుడిగా పేరుపొందారన్నారు. రాష్ట్రంలో ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సీట్లు సాధించడం ఖాయమన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో చింత ప్రభాకర్ భారీ మెజార్టీతో గెలిపించుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు అవగాహన కరపత్రం విడుదల

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్**

సిద్దిపేట, నవంబర్ 18, మనం న్యూస్ ప్రతినిధి: ఓటరు సమాచార చీటీ అందని వారు 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ ద్వారా కానీ, బూత్ లెవల్ ఆఫీసర్‌నుగాని సంప్రదించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ప్రధాన ఎన్నికల అధికారి జారీ చేసిన ఓటరు అవగాహన కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ 16వ తేదీ నుండి ఇంటింటికి ఎన్నికల బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా ఓటరు సమాచార చీటీని, ఓటరు అవగాహన కరపత్రాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

## పూర్తిస్థాయి అవగాహనతో సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి

**-డిఆర్ఓ నగేష్**




సంగారెడ్డి, నవంబర్ 18, మనం న్యూస్: ఎన్నికల నేపథ్యంలో మాస్టర్ ట్రైనర్లు పూర్తి స్థాయి అవగాహనతో నియోజకవర్గస్థాయి పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని డిఆర్ఓ నగేష్ అన్నారు. అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో పునఃచరణ శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 21, 22, 23 తేదీలలో ఆయా అసెంబ్లీ స్థానాల్లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడానికి పూర్తిస్థాయిలో సిద్ధం కావాలన్నారు. పోలింగ్ సిబ్బందికి అన్ని అంశాలపై పూర్తి పట్టు సాధించేలా శిక్షణలో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మహిపాల్‌రెడ్డి, ఏఓ పరమేశ్వర్, మాస్టర్ ట్రైనర్ కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య వైద్యం ఉచితం చేసేందుకు కృషి చేస్తా

**-పల్పనూరి శేఖర్**



సంగారెడ్డి, నవంబర్ 18, మనం న్యూస్: తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే విద్య వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు కృషి చేస్తానని సంగారెడ్డి బిఎంపి అభ్యర్థి పల్పనూరి శేఖర్ అన్నారు. శనివారం సంగారెడ్డిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సమాజానికి తాను చేసిన సేవలను గుర్తించి తనకు టికెట్ ఇచ్చినందుకు పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. గతంలో పాలించిన నాయకులు పూర్తిగా ప్రజలను విస్మరించారని, ప్రజా సమస్యలు పట్టించుకోకుండా గాలికి వదిలేశారన్నారు. వారు ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రజా సమస్యలు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. బిఎంపి పార్టీ సిద్ధాలు ప్రజలకు పూర్తిగా సేవాభావంతో ఉన్నాయన్నారు. తనను గెలిపిస్తే విద్య, వైద్య రంగాన్ని ప్రభుత్వపరం చేసి ప్రజలందరికీ ఉచితంగా అందేలా చూస్తానన్నారు. కావున ప్రజలు బిఎంపి పార్టీ మంచం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నుమాన్ అహ్మద్ సిద్ధిక్, శ్రవణ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, అబ్దుల్ కరీం, అబూ బాకర్, పవన్ కళ్యాణ్, మొహమ్మద్ పాషా, వసీం పాల్గొన్నారు.

## చింత ప్రభాకర్‌కు గొల్ల కురుమల సంఘం మద్దతు



సంగారెడ్డి, నవంబర్ 18, మనం న్యూస్: కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ శివారు గోకుల్ గార్డెన్స్‌లో గొల్లకురుమ ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లకురుమలు బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్‌కు మద్దతుగా తీర్మానం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా షిప్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ బాల్‌రాజు యాదవ్ హాజరై మాట్లాడుతూ చింతా ప్రభాకర్‌కు గొల్లకురుమల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక కురుమలకు గొర్రెలు పంపిణీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. గొల్లకురుమల భవనానికి కేసీఆర్ 15 ఎకరాల విస్తీర్ణంలో భవన నిర్మాణం చేపట్టారని, గొల్లకురుమల అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చింత ప్రభాకర్ విజయం కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, సిడిసి చైర్మన్ కసాలబుచిచరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ టిఎన్‌జిఓ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, బీరయ్య యాదవ్, ఆత్మకూరు నగేష్, నియోజకవర్గ కురుమ అధ్యక్షులు శ్రీకాంత్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.